


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు 10


### నల్లాకు మోటర్ బిగిస్తే

# రూ.5 వేలు జరిమానా..!




- తక్షణమే మోటర్ సీజ్... కనెక్షన్ కట్
- సప్లై సమయంలో లైన్ల వారీగా తనిఖీలు
- రంగంలోకి లైన్ మెన్ నుంచి ఎండీ వరకు
- నల్లా నీటి సరఫరాలో లోప్రెషర్‌కు చెక్...
- టార్గెట్ మోటర్ ఫ్రీ టాప్ వాటర్ కార్యాచరణ
- ఏప్రిల్ 15 నుంచి వాటర్ స్పెషల్ డ్రై వ్

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎం లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృా ఎథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై

మిగతా 7లో

### ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీమును ఎత్తేస్తే

# ఖబర్దార్

- బకాయిలు రూ.4వేల కోట్లను దశలవారీగా విడుదల చేయాలి
- 14 లక్షల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు
- 15 నెలల చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- నాలుగు నెలల హాస్టల్స్ బకాయిలు విడుదల చేయాలి
- ప్రభుత్వానికి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును ఎత్తివేయాలని ప్రభుత్వం చూస్తే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృాఎష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత రెండేళ్లుగా రూ. 4వేల కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనలో పడిందని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, విద్యార్థి నాయకులు రాందేవ్ మోడీ,

మిగతా 2లో

### తెలంగాణలో విజయవంతంగా ప్రజాపాలన

- సన్నబియ్యం పథకం పేదలకు వరం
- రాజీవ్ యువవికాసం పథకం నిరుద్యోగులకు వరం
- జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ యాత్రలో మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారెంటీ హామీల సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలుతో ప్రజాపాలన నడుస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని బి జే ఆర్ నగర్ లో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ..తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో

### అంగన్‌వాడి కేంద్రాలపై పూర్తి నమ్మకం కలిగేలా

# టీచర్లు మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పోషక విలువలుఉన్న ఆహారాన్ని అందించడంతోపాటు అంగన్‌వాడి కేంద్రాలపై పూర్తి నమ్మకం కలిగేలా అంగన్‌వాడి టీచర్లు పనిచేసిహైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐ.సి.డి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలపై మహిళా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావుతోకల్సి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు అత్యధికంగా పిల్లలు హాజరయ్యేలా చూడడంతోపాటు వారికి పోషక విలువలు ఉన్న ఆహారం, మెరుగైన సేవలు అందించి అంగన్‌వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా చూడాలని,హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. లక్ష్యం మేరకు ప్రతి సూపర్ వైజర్లు నెలకు 15 సెంటర్లను, సి.డి.పి.ఎ. 10 సెంటర్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, అంగన్‌వాడి కేంద్రాలకు పిల్లలు,గర్భిణీలు వచ్చేలా చూడాలన్నారు. కేంద్రాల్లో పిలల హాజరు శాతం తక్కువగా ఉన్న అంగన్‌వాడి టీచర్లు తమ పనితీరును మెరుగుపరచాలని,

మిగతా 2లో

# పెంచిన గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి

**సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి తొటపల్లి శంకర్**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పెంచిన గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ మేడ్చల్ నియోజకవర్గం కార్యదర్శి తొటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. గ్యాస్‌పై రూ. 50, పెట్రోల్, డీజిల్‌లపై పెంచిన ధరలను నిరసిస్తూ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మున్సిపల్ కార్యలయం ఎదుట కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూసామాన్య ప్రజలపై భారాలను మోపుతుందన్నారు. గత ఎన్నికల్లో ప్రధభూని మోడి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తానని హామీ ఇచ్చి మాట మార్చారని ఆరోపించారు. వెంటనే ధరలను తగ్గించకపోతే రానున్న కాలంలో బీజేపిని గ ద్దె దించే పరిస్థితి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమైకా, కాప్రా మండల అధ్యక్షురాలు కొదాసు జయమ్మ, మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప నాయక్, ఏఐటిసి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, గిరిప్రసాద్‌నగర్ సహాయ కార్యదర్శి కొండా సత్యం సాగర్, మల్లిక, భారతమ్మ, నాగేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఐస్ క్రీమ్ ఫ్లేవర్ గుర్తించండి.. రూ. 3 లక్షలు గెల్చుకోండి

**● ఏప్రిల్ 27న హై బిజ్ టీవీ ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ ● కర్టెన్ రైజర్ ఈవెంట్‌లో పాల్గొన్న హీరోయిన్ కావ్య కల్యాణ్ రామ్ ● హాజరైన బిగ్ బాస్ ఫేమ్ శ్వేత వర్మ, యాక్టర్ సమీర్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐస్ క్రీమ్ లవర్స్.. మీరు ఎంతగానో ఎదురు చూస్తున్న హై బిజ్ టీవీ ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ మళ్లీ వచ్చేస్తోంది. ఏప్రిల్ 27న ప్రోగ్రాం జరుగబోతోంది. ఈ నేపథ్యంలో కర్టెన్ రైజర్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న ప్రీమియా మాల్ వేదికగా దీన్ని చేపట్టారు. హీరోయిన్ కావ్య కల్యాణ్ రామ్, బిగ్ బాస్ ఫేమ్ శ్వేత వర్మ, యాక్టర్ సమీర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారితో పాటు సుహాస్ బి. శెట్టి (ఫౌండర్ సీఈవో, ఆర్గానిక్ క్రీమరీ బై ఐస్ బర్గ్ ఐస్ క్రీమ్స్),ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ – హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ ను హై బిజ్ టీవీ గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే..! ఈ సారి జరుగబోయేది 3వ ఎడిషన్. ఇందులో పాల్గొని.. కళ్లకు గంతలు కట్టుకుని ఐస్ క్రీమ్ టేస్ట్ చేసి దాని ఫ్లేవర్ చెప్పాల్సి ఉంటుంది. అలా ఎవరు ఎక్కువగా గెస్ చేస్తే వాళ్లే విజేతలుగా నిలుస్తారు. ఫస్ట్ ప్రైజ్ విన్నర్ లక్ష రూపాయలు గెలుచుకోవచ్చు.




సెకండ్ ప్లేస్ లో నిలిస్తే 50 వేలు దక్కుతాయి. 3వ బహుమతిగా 25 వేలు అందిస్తారు. అలాగే 25 మంది లక్కీ డ్రా విన్నర్స్ ను కూడా ఎంపిక చేస్తారు. ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ కు ఐస్ బర్గ్ ఐసీ క్రీమ్స్ ఆధ్వర్యంలోని ఆర్గానిక్ క్రీమరీ సహకారాన్ని అందిస్తోంది. ఏప్రిల్ 27న ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న ప్రీమియా మాల్ లో ఈ కాంపిటీషన్ జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ పోటీలో పాల్గొనే వాళ్లు 250 రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అందులో 100 రూపాయల విలువచేసే ఐస్ క్రీమ్ వోచర్ ను రీడిమ్ చేసుకోవచ్చు. ఇక, కర్టెన్ రైజర్ లో భాగంగా హాజరైన గెస్ట్ లు కళ్లకు గంతలు కట్టుకుని.. ఐస్ క్రీమ్ టేస్ట్ చేసి.. ఫ్లేవర్ ఏంటో చెప్పారు. అక్కడున్న వారిని ఇదెంతగానో ఆకట్టుకుంది. మరి మీరు కూడా ఏప్రిల్ 27న జరిగే ది గ్రేట్ ఇండియన్ ఐస్ క్రీమ్ టేస్టింగ్ ఛాలెంజ్ లో పాల్గొనాలనుంటే వెంటనే ఆన్ లైన్ లో రిజిస్టర్ అవండి. – కర్టెన్ రైజర్ కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8008574747 నంబర్ లో సంప్రదించండి

# అంగన్‌వాడి కేంద్రాలపై పూర్తి నమ్మకం కలిగేలా టీచర్లు మెరుగైన సేవలు అందించాలి

**మొదటి పేజి తరువాయి :** కేంద్రాలకు వచ్చే పిల్లల్లో ఆరోగ్య రీత్యా నాణ్యమైన పోషక విలువగల ఆహారాన్ని అందించాలన్నారు. రాష్ట్రంలో అన్ని అంశాల్లో 80శాతం ఉందని కేంద్రాలకు వచ్చే పిల్లలు,గర్భిణీలు,బాలింతలకు ఇంకా మెరుగైన సేవలు అందించి 95శాతంవరకు పెంచాలని, ప్రతి సెగ్మెంట్ కిందినుంచి ఐదవ స్థానంలో ఉన్న అంగన్‌వాడి టీచర్లకు మెమోలు జారీ చేయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు వచ్చిన ఫోక్సో కేసులకు సంబంధించి ఇంకా ఏంత చెల్లించవలసి ఉందని,జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. హైదరాబాద్ జిల్లాలోని సిసిఐ,శిశువిహార్,అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లోని 0–5 ఏళ్ళలోపు పిల్లలకు ఆర్.బి.ఎస్.కె.వైద్యులచే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఆరోగ్య రీత్యా వివిధ రకాల టీకాలు అందించాలని ,పుట్టుక లోపాలు, ఏదుగుదల లోపాలు,అనుకున్నదానికంటే ఏక్కువ బరువుతో పాటు వివిధ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పోషణ పక్షం గోడ పత్రికను ఆవిష్కరించి పోషక పక్షం వారోత్సవా లను విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచే యాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్ రావు,డి.ఐ.ఓ. డా. శ్రీధర్,సి.డి.పి.ఓ.లు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్.ఎఫ్.సి కాలనీలో మెగా రక్త దాన శిబిరం

**● కార్యక్రమానికి హాజరు కానున్న ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ● యువత పాల్గొని రక్తదానం చేయాలన్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గురువారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో మెగా రక్త దానం కార్యక్రమం జరుగనుంది. ఎస్.ఎఫ్.సి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరుగనున్న ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, యువత, మేధావులు పాల్గొననున్నారని సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రమాదాలు, ఇతర ఘటనల ద్వారా ఎంతో మంది రక్తం అందక ప్రమాదకర పరిస్థితుల్లో ఉంటున్నారని, రక్తం అందక ఆపదలో ఉన్న వారు ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఉందని అలాంటి వారి కోసం రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజ హితం కోరుతు ఎంతో మంది యువత రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని కానీ అలాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, తగిన వెసులు బాటు కల్పించాల్సిన అవసరం ఉందని చేపూరి శంకర్ తెలిపారు.

# గంటల వ్యవధిలోనే భార్యాభర్తల సూసైడ్

**– హయత్ నగర్‌లో ఘటన**





హయత్ నగర్, మేజర్ న్యూస్ః గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్కు చెందిన రత్నగిరి శిరీష (21), నాగేశ్(25) దంపతులు హయత్ నగర్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో నివాసం ఉండేవారు. నాగేశ్ జాబ్ సర్చ్లో ఉండగా, శిరీష ఇంటి వద్దే ఉంటుంది. వీరికి 11 నెలల బాబు ఉన్నాడు. మంగళవారం ఇంట్లో ఇద్దరి మధ్య గొడవ రావడంతో భార్య చున్నీతో సూసైడ్ చేసుంది. విషయం తెలిసిన పోలీసులు విచారణ నిమిత్తం నాగేశ్ను అరెస్ట్ చేయగా, సాయంత్రం జామీన్పై విడుదల చేశారు. కాగా, బుధవారం తెల్లవారుజామున నాగేశ్ హయత్ నగర్ మేయిన్ రోడ్డుపై ఉన్న రిలియన్స్ డిజిటల్ భవనంపైకి ఎక్కి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృాఎతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో విజయవంతంగా ప్రజాపాలన

**మొదటి పేజి తరువాయి :** నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను, అభి వృాఎద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృాఎతంగా ప్రచారం చేయాలని పిలువునిచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పంపిణీ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఆయా వర్గాలు ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృాఎషి చేస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. అంబేద్కర్ రచించిన మన భారత దేశ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను క్షేత్రస్థాయి నుంచే ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలువునిచ్చారు. మహానీయుల ఆశయాలను కాపాడుకోవడంతో పాటుగా ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇచ్చిన పిలువు మేరకు చేపట్టిన జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ యాత్ర కార్యక్రమం ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజే యాలని ఆయన పిలువునిచ్చారు.ఈ కార్య క్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఎ ఫహీం, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఉమేష్ సింగ్, సంపత్ గౌడ్, ప్రవీణ్, పోతులవినోద్ యాదవ్, సీనియర్ నాయ కులు బీకే శ్రీనివాస్, నోరి. సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, సంతోష్ రాందా స్,ఫరీద్, ఇస్తారి, ఆశ, ప్రభ, రోజారమణి శారద, లాస్య,రాహుల్, కిషోర్, రంగమ్మ, సలీమ్,ఎండి అక్తర్, ఎండీ మసీద్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీమును ఎత్తేస్తే

# ఖబర్దార్

**మొదటి పేజి తరువాయి :**

మణికంఠ, అనంతయ్య రాజేందర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో 14 లక్షల మంది ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థుల చదువులు అగమ్య గోచరములో పడ్డాయని ఆవేదన చెందారు. విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో వారి విదేశీ చదువులు , ఉద్యోగాలు పై తీవ్ర ప్రభావం చూవుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి కాంట్రాక్టర్ల పై ఉన్న ప్రేమ విద్యార్థులపై లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఫీజు రియంబర్స్మెంట్ స్కీం జోలికి వస్తే ... ఖబర్దార్ అని హెచ్చరించారు. గత నాలుగు నెలలుగా విద్యార్థుల మిస్ బిల్లులు , హాస్టల్స్ హద్దులు చెల్లించక పోవడంతో వాటి నిర్వహణ త్రిశంకు స్వర్గంలో పడిందని వాపోయారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి, విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేకుంటే విద్యార్థులతో కలిసి తమ ఉద్యమాన్ని ఉధృాఎతం చేస్తామని ఆయన హెచ్చరించారు. నీల వెంకటేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇంత కఠినంగా వ్యవహరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఫీజులు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు . ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కదిలి రాకుంటే చలో అసెంబ్లీ, చలో సెక్రటేరియట్ కు సిద్ధమవుతామని అన్నారు.

# సిద్ధాంతాల కోసం పని చస్తే ప్రజలే ఆదరిస్తారు : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సిద్ధాంతల కోసం పనిచేస్తే ప్రజలే ఆదరిస్తారని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జి మాధవరం కాంతారావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కెపిహెచ్బి డివిజన్ వసంత నగర్ బస్ స్టాప్ వద్ద డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాధవరం కాంతారావు పాల్గొని జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా

## కెపిహెచ్‌బిలో ఘనంగా భాజాపా ఆవిర్భావ వేడుకలు

కాంతారావు మాట్లాడుతూ రెండు సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం ఈరోజు 250 సీట్లతో అతిపెద్ద పార్టీగా ఆవిర్భాయించింది అన్నారు. అదేవిధంగా 18 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ప్రతిష్టకు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్స్ లో అందరం కలిసి పనిచేసి ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని అన్నారు . రానున్న ఇరవై ఏళ్లు బిజెపి అధికారంలోకి ఉంటుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేశభక్తుల సుధా రవి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, దళిత మోర్చా నాయకుడు చిన్నా , దేశభక్తుల రవి, రత్న కుమారి, డాక్టర్ శిరీష రెడ్డి, పవన, బిజెపి సీనియర్ నాయకులు హరిబాబు, భగవత్ రెడ్డి, పిడుగు శ్రీనివాస్, చంద్ర రెడ్డి , మధు గౌడ్ , కృష్ణమోహన్, వరప్రసాద్, కామేశ్వరరావు, నరేన్, కిరణ్ , బాలాజీ, చక్రవర్తి బిజెపి కార్యకర్తలు హాజరై బిజెపి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకు సీఐ కౌన్సెలింగ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 5 మంది రౌడీషీటర్లకు.. సస్పెక్ట్ షీటర్లకు బుధవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.



నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తును, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు సీఐ హితవు పలికారు. ఇందులో ఎస్ఐలు రాంనారాయణ్, సరితా రెడ్డి, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

# రమ్య గ్రౌండ్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించిన ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రమ్య గ్రౌండ్ సెంటర్ వద్ద జనసైనికులు సలాది శంకర్, పుప్పాల అంజి, సుంకర సత్యసాయి ల ఆధ్వర్యంలో చలివేంద్ర ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి, చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగ ప్రేమ కుమార్ మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగా రమ్య గ్రౌండ్ సెంటర్లో చలివేంద్ర%శీ% ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ద్వారా వేసవికాలంలో అలసిన బాటసారులకు మజ్జిగ , చల్లటి నీరు అందించిన జన సైనికుల అభినందించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా మోతెపల్లి భరత్ కుమార్, తోట రమేష్, అట్లూరి దీపక్, కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, నాగేంద్ర , వేముల మహేష్, కలిగినీడిప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, పోలేబోయిన శ్రీనివాస్, మండల రమేష్, పులగం సుబ్బు , వీర మహిళలు యాల్లా శిరీష, అనిత గాలి తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నరేంద్ర పార్క్ కీర్తిశేషులు టైగర్ ఆలే నరేంద్ర 11వ వర్ధంతి సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బల్గూరి రంగారావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు పుట్టా శివశంకర్ నేత, వెంకటేష్ గౌడ్, కుమార చారి, నరసింహారావు, ఆర్కే చారి, సుబ్బారావు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ కు చెందిన పలు వురు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. వీరి దరఖాస్తులను పరిశీలిం చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వైద్య ఖర్చులు నిమి త్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ 1,30,000 మంజూరు చేశారు. ఈ మేరకు వైద్య ఖర్చుల కోసం సి.శ్రీనివాస్ కు (ఎల్ ఓసి) (రూ 85,000), ఎమ్.మధుసూదన్ కు (సిఎంఆర్ ఎఫ్)(రూ 45,000) మంజూరు చేశారు. సంబంధిత చెక్ లను బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్ పల్లిలోని తన క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. .అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సంక్షేమ సహాయనిదధి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుంద ని, దీనిని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, వెంకన్న, అనిల్ కిషోర్, అమీనుద్దీన్,చిన్నాయాదవ్, సురేష్, బాలకృష్ణ, బంటి,హేమంత తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో కనీస సదుపాయాలు కల్పనకు కృషి

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో కనీస సదుపాయాల కల్పనకు తన శాయ శక్తులా పని చేస్తున్నానని కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ తెలిపారు. బుధవారం మల్లికార్జున్ నగర్ లో రూ 42 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి సహకారంతో గౌతంనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తు న్నట్లు చెప్పారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికల లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తు న్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కుడు మేకల రాముయాదవ్, మల్లికార్జున్ నగర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటయ్య, అచ్యుతరావు, గోపాల్ రెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణయాదవ్, బైరు అనిల్, వాసుదేవ రావు పాల్గొన్నారు.



శివ భక్త మార్కండేయ స్వామి ప్రధాన ద్వారగడప పూజ కార్యక్రమంలో జిల్లా గణేష్ నేత కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శివభక్తా మార్కండేయ స్వామి దేవాలయంలో కీర్తిశేషులు జిల్లా సహవేవ్ గారి జ్ఞాపకార్థం విరాళంగా ప్రధాన ద్వారము గడపను ఇవ్వడం జరిగిందన్నారు, ఇందులోభాగంగా వారి కుటుంబ సమేతంగా గర్భగుడిలో గడప రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో కొండపాక గ్రామ పద్మశాలి సంగం అధ్యక్షులు మంతెన నాగరాజు, మామిడాల వెంకటేశం ,రవి, యాదగిరి , నవీన్, నాగరాజు, మరియు పద్మశాలి కులబంధువులు పాల్గొన్నారు. కూకట్ పల్లి మేజర్ న్యూస్ :

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
O.S. No. 1264 OF 2025

BETWEEN:

1. Anitha, W/o. Hari Krishna, D/o. late DoddiNarsing Rao, Aged 45 years, Occ: Housewife, R/o. H.No. 2-2-1105/B/7, Tilaknagar, Indira nagar, New Nallakunta, Hyderabad. 2. Doddi Manohar, S/o. late DoddiNarsing Rao, Aged 51 years, Occ: Pvt. Employee, R/o. H.No. 2-2-1105/B/7, Tilaknagar, Amberpet, Hyderabad. 3. Doddi Ramakrishna, S/o. late DoddiNarsing Rao, Aged 41 years, Occ: Pvt. Employee, R/o. H.No. 2-2-1105/B/7, Tilaknagar, Amberpet, Hyderabad.

..Plaintiff/s

AND

1. The Tahsildar, Musheerabad mandal, Hyderabad.
2. To Whom so ever it may concern

..Defendant/s

Whereas the petitioners have filed declaration suit to declare the plaintiffs as the legal heirs and representatives of Late D.R. Kalavathi,W/o. late D.Narsing Rao, who died on 30-03-2018.The Hon'ble Court on 25-03-2025 permitted to publish notice for appearance of the interested parties whom so ever it may concern.

Please take notice that the above said case is posted for appearance on 25-04-2025, on that day the interested parties should appear either through an advocate or in person before the Hon'ble court at 10.30 A.M. without fail. If you fail to appear before the Hon'ble court on the above said day the case will be decided as ex-parate.

// By Order //
M.V.VENU, Advocate
H.No. 1-1-29/161-163/124/E,
Weavers colony, Padmashali
Township, Kapra, Hyderabad. 500103
Phone Nos. 9705163339

సూర్య
www.suryaa.com
గురువారం
10 ఏప్రిల్ 2025

# రాజీలేని పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. అంజయ్య నాయక్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాజీలేని పోరాటాలతోనే ఆదివాసీ గిరిజనుల సమస్యలు పరిస్కారమైతాయని, ఇందుకు బలమైన ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. అంజయ్య నాయక్ కోరారు. హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా 4 వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఆర్. అంజయ్య నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ మహా నగరంలో గిరిజనుల ముఖ్యంగా లంబాడా తెగకు చెందిన ప్రజలు ఇంటి స్థలాలు లేక మురికి వాడల్లో నివసిస్తున్నారని, వారికీ ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలేద్దన్నారు. ఇళ్లులేని పేద గిరిజనులకు డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని అయన డిమాండ్ చేసారు. దశాబ్దాలుగా గిరిజన యువతకు రుణ సౌకర్యం కల్పిస్తున్న ట్రై కార్ లో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలను తక్షణం విడుదల చేసి, శాంక్షన్ అయి, చెక్కులు సిద్ధంగా ఉన్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, గిరిజన సమాఖ్య నాయకులూ ఆర్. శంకర్ నాయక్, చందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా హరి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారాయణ నాయక్, ఉపాధ్యక్షులుగా రాజు నాయక్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దశరథ్ నాయక్ లను మహాసభ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంది.

# బాలరాముని అవార్డులు ప్రదానం

## వైభవంగా భారత్ ఆర్ట్స్ 12వ వార్షికోత్సవం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : భారత్ ఆర్ట్స్ అకాడమీ 12వ వార్షికోత్సవ వేడుకలు, జైశ్రీరాం శ్రీరామనవమి వేడుకలు-బాలరాముని పురస్కారాల ప్రదానం రవీంద్రభారతిలో వైభవంగా జరిగాయి. వ్యవ స్థాపక అధ్యక్షురాలు లలిత ఈ వేడుకలను నిర్వహించారు. కోలేటి దామోదర్ గుప్త(పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ ఛైర్మెన్)ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాగబాల సురేశ్ కుమార్(సినీదర్శకుడు), మలక్‌పేట శైలజ, సుమతి, ఫణి జ్యోతి,గంగాధర్, భారతి-అతిథులుగా హాజరయ్యారు. 16మంది నృత్యగురువులను,సంగీతగురువులను ,వారి శిష్యబృందాన్ని ఈ సందర్భంగా సత్కరిచారు. బాలలు చేసిన నృత్యాలు వివేషంగా అలరించాయి. భరణి, మైథిలి, గీతాశ్రీ,సాహితి, సంజీవని, దివ్య,లావణ్య, సౌమ్య, శివాని వాణి,సుష్మ, డా.నిషిత, సరిత-నృత్యగురువులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# 15న కవయిత్రి 'శశిబాల'కు స్వరలయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'స్వరలయ' సాంస్కృతిక సేవా సంస్థ, ఆదిలీల ఫౌండేషన్(డా. ఎస్.ఆదినారాయణ,న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి, ప్రశంసాపత్రాల రూపశిల్పి, చేబ్రోలు శశిబాల(శ్రీకీర్తనా ఫౌండేషన్ , వ్యవస్థాపక అధ్యక్షురాలు)కు ఈనెల 15న సా.5గం.లకు త్యాగరాయగానసభలో ఆత్మీయ సత్కారం నిర్వహించనున్నారు. ఈ సంద ర్భంగా 'అభినందన మందార మాల' శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నారు ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోమన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. శిరోమణి డా.వంశీరామరాజు విశిష్ట అతిథిగా పాల్గొంటారు. ఎస్వీ రమణమూర్తి, ఎస్ ఆర్ ప్రభాకర్ ఈమేరకు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. వైయస్ రామకృష్ణ డా.సియిసింధూర, ఎస్ఆర్ ప్రభాకర్, సాయిమేఘన, ఇందునయన, తుషారనిలయ,కేవీజి ఆనంద్-సినీగీతాలను ఆలపిస్తారని తెలిపారు.

# కొమరగాని శంకర్ గౌడ్‌కు నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ఖాజాగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమరగాని శంకర్ గౌడ్ (75 ) మంగళవారం మృాఎతి చెందారు. విషయం తెలుసుకున్న పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ బుధవారం శంకర్ గౌడ్ ఖాజాగూడలోని నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే గాంధీ పరామర్శించారు.



# వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల కోసం ఎస్ఎన్డిపి అధికారులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుకు ఎస్ఎన్ డి పి అధికారులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, వీడియ కాలనీ ఎఫ్సిఐ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు వరద నీటి కాలువ నిర్మాణ పనులలో కొన్ని మార్పు చేర్పులను చేసే విధంగా సంబంధిత అధికారులు కాలనీవాసులతో కలసి చర్చించడం జరిగిందని, ఈ సమస్యను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృాఎష్టికి తీసుకువెళ్లి సమస్యపై చర్చించి త్వరలోనే పనులను వున ప్రారంభించి పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృాఎషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు ఉమాకిషన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, కప్పెర రమేష్, కాలనీ వాసులు రవీందర్ రెడ్డి, జగన్, ఎం వి రావు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: డివిజన్లో నీటి యుద్ధాలు లేకుండా చర్యలు చేపట్టాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి అధికారులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కోరారు. బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్ పరిధిలోని చండేశ్వరి కాలనీ, బాల్ రెడ్డి నగర్ బస్తీలో పర్యటించారు. కాలనీ వాసులతో స్థానిక సమస్యలపై హారా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్ రెడ్డి నగర్ బస్తీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వెంటనే పని చేయని పవర్ బోర్ ను రిపేర్ చేయించాలని, డివిజన్ పరిధిలో కూడా వేసవి దృాఎశ్య నీటి కొరత లేకుండా చూడాలని అధికారులను కోరారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దని బస్తీ వాసులకు సూచించారు. చండేశ్వరి కాలనీలో చెత్త కుప్పలు లేకుండా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందిని కోరారు. కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టాలని స్థానికులు కోరగా, త్వరలోనే పనులు మొదలు పెడతామని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు బిక్షం, వినోద్, జగత్ కుమార్, సత్తయ్య, రమేష్, అశోక్, వేణు, ప్రభాకర్, జంగారెడ్డి, కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, లింగస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉంది : కొలన్ శ్రీనివాస్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బావు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పిలువునిచ్చారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ, 19 వ డివిజన్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరవ రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బావు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని అన్నారు. అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కొలన్ బాల్ రెడ్డి, కమ్మెట నారాయణ,19వ డివిజన్ అధ్యక్షులు డీలర్ శంకర్, 18వడివిజన్ అధ్యక్షులు కె రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి , కే అశోక్, శెట్టి జీతయ్య, కోలన్ ప్రశాంత్ రెడ్డి, యువ నాయకులు జిత్తు, టిల్లు, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, వాసు వరగాని, సందీప్, రాము, టీ జెంతేందర్, కే జితేందర్, కే ప్రశాంత్, కే మల్లేష్, తరుణ్, తిరుపతి రెడ్డి, జగన్ యాదవ్, రాజి రెడ్డి, రాజేందర్, జిత్తు , శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, హరియా నాయక్, రాంచందర్ నాయక్, సురేష్ రెడ్డి, సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీర బాబు, సాయి, ప్రేమ్, కోటేశ్వరి, సాయి రాజ్, నవ్య, మౌళీశ్వర్, పితాని శ్రీనివాస్, మురళి, ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, కరుణ, నాగిన, రమణి, సరిత రెడ్డి, ధనలక్ష్మి, రమ, మొహమ్మద్, రఘు, హరి బాబు, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, గోలి శ్రీను, రమేష్, దినేష్, క్రాంతి, మల్లికార్జున్, లోకనాథం, ఏ .శ్రీనివాస్, విజయ లక్ష్మి, తులసి దాస్, మధు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ లో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము లో జరిగిన శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహోత్సవం బాగంగా రథయాత్ర కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేసిన రథయాత్ర ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం నిర్వహించిన రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున ప్రజల మధ్య ఎంతో భక్తి శ్రద్ధలతో ఊరేగింపు కొనసాగిందన్నారు. ఆధ్యాత్మికం వెల్లివిరిసినది. పుర విధులలో రామ నామాం తో ,జై శ్రీరామ్ అని మార్మోగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శర్మ , దేవి నేనీ ప్రసాద్, చంద్రశేఖర్, హర్ష, ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సామాజిక వర్గాల ఆదర్శకిరణం 'వంగాల'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీసీ సామాజిక వర్గాల ఆదర్శకిరణం వంగాల బాలరాజ్ గౌడ్ అని బీసీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌పేర్కొన్నారు. ఆయన ఛాంబర్‌లో ప్రధానసంపాదకుడు బాలరాజ్ గౌడ్ చే వెలువడుతున్న 'ఆదర్శకిరణం'మాసపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలలక్ష్మి, మందవేణుగోపాల్, రాజేంద్రప్రసాద్, మంజులాగౌడ్(మేనేజర్), బాలరాజ్‌గౌడ్(సంపాదకుడు)పాల్గొన్నారు. బీసీల గొంతుకగా నిలుస్తున్న బాలరాజ్‌గౌడ్‌ను వీరంతా అభినందించారు.

# ఈనెల 11న బిజెఆర్ భవన్‌లో ఫూలే జయంతి వేడుకలు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఈ నెల 11న కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల జయంతి, బీ పీ మండల్ వర్ధంతి కార్యక్రమాలకు అందరూ హాజరై విజయవంతం చేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి బుధవారం నాడు ఎల్బీనగర్ లో మహాత్మా పూలే విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ భారతదేశ సమాజం సమూల అభివృద్ధికి, బడుగుల ఆత్మగౌరవానికి పోరాటం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ అని కొనియాడారు. వారు చేసిన సేవలు, వారు వేసిన బాటలో పయనించడం వల్లే నేడు అభివృద్ధి ఆత్మ గౌరవం అందుకోగలుగుతున్నామని వారు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశ సామాజిక న్యాయ సిద్దాంతానికి పునాది వేశారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా అణగారిన వర్గాలు అభివృద్ధి ఆత్మ గౌరవంతో బతికే విధంగా రాజ్యాంగ నిర్మాణం చేశాడని



వారన్నారు. బీసీల మహనీయుడు బిపి మండల్ భారత దేశ బీసీల స్థితిగతులు మార్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నేతలు పంజాల జైహింద్ గౌడ్, చామకూర రాజు, కె వి గౌడ్, వీరమల్ల లింగయ్య గౌడ్, ఆప్కా గజేంద్ర యాదవ్, వాసు కె యాదవ్, వేముల కొండల గౌడ్, బోయపల్లి లింగస్వామి, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, తండా ఉపేంద్ర యాదవ్, ఘోర శ్యాంసుందర్ గౌడ్, కుమార్, బైరు శేఖర్, వెంకటాచారి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన లష్కర్ జిల్లా సాధన సమితి బృందం, అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా సాధనకు తనవంతు చేయూతను అందిస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. మంగళవారం లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధుల బృందం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తప్పకుండా సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ విషయంపై ముఖ్యమంత్రి కి లేఖ రాయడంతో పాటు వచ్చే అసెంబ్లీ సమావేశంలో కౌన్సిల్ ఈ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని కవిత లష్కర్ సాధన సమితి ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, జి.ఎస్. బాలరాజ్ యాదవ్, శైలందర్, సునీల్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ చారి, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

# సముద్ర తరంగాల అస్థిరతలపై అధ్యయనం

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పరిశోధనాంశాలను వెల్లడించిన బ్రిటన్ నిపుణుడు డాక్టర్ అనిర్బన్ గుహ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సముద్ర తరంగాల అస్థిరతలపై చేసిన పరిశోధన, అధ్యయనాంశాలను బ్రిటన్ డండీ విశ్వవిద్యాలయంలో పర్యావరణ ద్రవ మెకానిక్స్ లో సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ అనిర్బన్ గుహ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సముద్ర తరంగాల అస్థిరతల'పై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సముద్ర పొరలలో పదునైన సాంద్రత పొరలు, వాటి సుదూర అనువర్తనాల లోతైన అన్వేషణను సదస్యులతో పంచుకున్నారు . ప్రపంచ సముద్ర నమూనాలను మెరుగుపరచడం లో, వాతావరణ అంచనాలను మెరుగుపరచడంలో, జలాంతర్గామి నావిగేషన్, ఆఫ్ షోర్ నిర్మాణాల కోసం వేవ్ లోడింగ్ విశ్లేషణలో వాటి ఔచిత్యాన్ని ఆయన నొక్కి చెప్పారు. డాక్టర్ గుహ క్లాసికల్ లీనియర్ స్టెబిలిటీ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించారు. సాంప్రదాయ సాధనాలు కొన్ని సందర్భాలలో ఎందుకు లోపభూయిష్టంగా ఉండవచ్చో ఆయన వివరించారు. ప్రవాహం ప్రారంభంలో కొన్ని పరిస్థితులలో స్థిరంగా కనిపించినప్పటికీ, అది ఘాతాంక పెరుగుదల ద్వారా అస్థిరతలోకి



మారగలదని డాక్టర్ గుహ పేర్కొన్నారు. అయితే దీనిని ఇప్పుడు మెరుగైన ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చన్నారు. తరంగ-ఆధారిత అస్థిరతలు ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న క్లిష్టమైన పొడవు ప్రమాణాలను గుర్తించడంలో ఆయన పరిశోధన కొత్త అంతర్దృష్టులను అందిస్తోంది. తొలుత, ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులతో కలిసి డాక్టర్ గుహను దుశ్శాలువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. కాగా, ఈ అతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని డాక్టర్ లిమా బిశ్వాస్, డాక్టర్ వి.కామేశ్వర శ్రీధర్ సమన్వయం చేశారు. ఈ ఉపన్యాసం అధ్యాపకులను ద్రవ డైనమిక్స్, పర్యావరణ శాస్త్రంలో అత్యాధునిక పరిశోధనలకు పురిగొలిపింది.

# హనుమాన్ జయంతి విజయయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి..

### బాలానగర్ ఏసీపీ హనుమంత రావు




బాలానగర్ మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతిని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాలానగర్ ఎసిపి హనుమంతరావు పిలుపునిచ్చారు. సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణపై ఈ మేరకు ఉత్సవ కమిటీలతో బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అధ్యక్షత వహించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై శాంతి కమిటీ సమావేశం నిర్వహించి, వీర హనుమాన్ విజయయాత్రపై ఏసీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి హనుమంతా రావు మాట్లాడుతూ పరిమితికి మించి శబ్దంతో కూడిన సౌండ్ బాక్సులు వాడకూడదని స్పష్టం చేశారు. డీజేలకు అనుమతులు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అనుమతుల కొరకు నిర్వాహకులు ముందే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనుమతులు పొందినవారికి సైబరాబాద్ పోలీస్ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో డిఐ నాగిరెడ్డి, ఎస్ఐలు రాంనారాయణ్, సరిత

# మే 18న తెలంగాణ గోశాలల నిర్వహకుల,గోపోషకుల సదస్సు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: మానవజాతి మనుగడకు,వారు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడంలో గోవులు కీలకమైన పాత్ర వహిస్తాయని మాత నిర్మలానంద యోగ భారతి పేర్కొన్నారు.సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో విజయ రామరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మే 18న లక్డీకాపూల్, ఖైరతాబాద్ లోని శ్రీ వాసవి సేవా కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో గోవులను పోషిస్తున్న గోశాలల నిర్వాహకులు,గోపోషకుల సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. పంచ గవ్యాలతో మానవులకు ఎలాంటి రోగాలు రాకుండా ప్రకృతి సిద్ధంగా ఆరోగ్యంగా జీవించడం ఎలా, తెలంగాణ రాష్ట్రంలో గోవులను ఎలా సంరక్షించుకోవాలి, మానవుడి మనుగడ గోవుల ప్రాముఖ్యత




తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించి భవిష్యత్తులో గో రక్షణపై అనేక తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు.

# ఫెస్టివ్ ధమాకా లక్కీడ్రా కోసం నేషనల్ మార్ట్ గ్రాండ్ ఫినాలె

**● 222 బహుమతులు ఇచ్చిన నేషనల్ మార్ట్ ● మెగా ప్రైజ్ - సరికొత్త కారు గెలుచుకున్న కె. నిర్మల**




హైదరాబాద్,మేజర్ న్యూస్: దేశంలో ప్రముఖ రీటైల్ చైన్ అయిన నేషనల్ మార్ట్ – ఇండియా కా హైపర్ మార్ట్ తన కస్టమర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రాను తన నాగారం స్టోర్లో సగర్వంగా ప్రకటించింది. ఈ ప్రాంతంలో వినియోగదారులు అందరూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదించడానికి వీలుగా మార్చి 1 నుంచి మార్చి 31 వరకు నిర్వహించిన ఈ ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రాను డిజైన్ చేశారు. నేషనల్ మార్ట్ తన ఫెస్టివల్ ధమాకా లక్కీ డ్రా గ్రాండ్ ఫినాలేను అద్భుతంగా నిర్వహించింది, ఇందులో మొత్తం 222 బహుమతులు ప్రదానం చేశారు. మెగా బహుమతిగా సరికొత్త కారును ప్రకటించడం సాయంత్రం హైలైట్. ఇది ఈ సందర్భానికి అపారమైన ఉత్సాహాన్ని ఇచ్చింది. బంపర్ బహుమతిలో భాగంగా గ్రాండ్ బహుమతి తో పాటు 13 మంది లక్కీ కస్టమర్లకు సరికొత్త డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్లను అందించారు. మరో 13 మంది విజేతలు గ్రాండ్ ప్రైజ్ గా సరికొత్త ఎయిర్ కూలర్ల ను అందుకున్నారు. 195 మంది కస్టమర్లు సరికొత్త డిన్నర్ సెట్లతో సంతోషంగా ఉండటంతో ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రా అందరికీ మరువలేని వేడుకగా మారింది. నేషనల్ మార్ట్ తన ఫెస్టివల్ ధమాకా గ్రాండ్ ఫినాలేను నాగారం స్టోర్ లో నిర్వహించి విజేతలను ప్రకటించింది. ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రా అనేది నేషనల్ మార్ట్ నిర్వహించే అతిగొప్ప కార్యక్రమం. ఇక్కడ వినియోగదారులు కొనుగోళ్లు చేసినప్పుడు అద్భుతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం లభించింది. ఈ ఫెస్టివల్ ధమాకాను మొత్తం 13 నేషనల్ మార్ట్ స్టోర్లలో నిర్వహించారు. ప్రతి చోటా నెల రోజుల ప్రమోషన్ లో షాపర్లు పాల్గొనడానికి, పెద్ద విజయం సాధించడానికి అవకాశాన్ని అందించారు.ఫెస్టివల్ ధమాకా లక్కీ డ్రా కార్యక్రమంలో విజేతలకు ఉత్తేజకరమైన, విలువైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. వినియోగదారులు ఈ కార్యక్రమం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తంచేసి, ప్రశంసించారు. ఈ సందర్భంగా నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యష్ అగర్వాల్ మాట్లాడుతూ, ఈ ఫెస్టివల్ ధమాకా లక్కీ డ్రాకు కస్టమర్ల నుంచి వచ్చిన అసాధారణ ఆదరణ చూసి మేమెంతగానో ఆనందిస్తున్నాము. పండగ సందర్భంగా వారికి ఆనందాన్ని పంచాలని, మాకు విశ్వాసంగా ఉన్న కస్టమర్లకు తిరిగి ఇవ్వాలన్నదే మా లక్ష్యం అన్నారు. అదంతా చేసినందుకు ఎంతో సంతోషం గా ఉన్నాము. కస్టమర్లు ఇక్కడ షాపింగ్ను ఆస్వాదిస్తారని, భవిష్యత్తులో మరింత ఉత్తేజకర మైన విషయాల కోసం ఎదురు చూస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఘన విజయం సాధించి పండుగ సీజన్ కు మరింత ఉత్సాహాన్ని నింపింది. విజేతలందరికీ నేషనల్ మార్ట్ తన హృదయపూర్వక అభినందనలను తెలియజేసింది. ప్రచారాన్ని విజయవంతం చేయడంలో పాల్గొన్న ప్రతి కస్టమర్ కు ధన్యవాదాలు తెలిపారు

# రెవెన్యూ పెంచాలి

## జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ జలమండలి అధికారులతో బుధవారం రోజున ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ.... రెవెన్యూ పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ఇప్పటీవరకు అధిక బకాయిఉన్న కనెక్షన్లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రతినెల బోర్డుకు మరింత ఆదాయం సమకూరనుందని ఈడీ తెలిపారు. అలాగే వాణిజ్య కనెక్షన్ల బకాయిలపైన దృష్టి సారించాలని, దీర్ఘ కాలంగా బిల్లులు చెల్లించని వాణిజ్య కనెక్షన్ల నుంచి బకాయిలు వసూలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జలమండలి ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 విఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, అంబేడ్కర్‌ల ఔచిత్యం ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'జై బాపు, జైభీమ్, జై సంవిధాన్' కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బుధవారం సాయంత్రం సికింద్రాబాద్ నియోజకవర్గము బౌద్ధనగర్ డివిజన్ లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియజకవర్గ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరే షన్ చైర్మన్ కల్వ సుజాత, హాజరయ్యారు. ఈ సందర్భంగా బాపూజీ, డాక్టర్ అంబేడ్కర్, భారత రాజ్యాంగం చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు మహనీయుల గురించి, రాజ్యాంగం గురించి వివరించి వాటి విలువలను తెలియజేశారు. ఆదం సంతోష్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. యువకుల కోసం యువ వికాసం పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామన్నారు. కల్వ సుజాత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం, ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలుపరుస్తుంది అని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్, షకీల్, కిరణ్, తుమ్మరాజు, నాని, రజిత, కవిత, లడ్డు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బై'సాకి వేడుకలకు మాజీ మంత్రికి ఆహ్వానం



అమీర్ పేట,మేజర్ న్యూస్: అమీర్ పేట గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బైసాకి ఉత్సవాలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ప్రబంధక్ కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆహ్వానం పట్ల ఎమ్మెల్యే ఆనందాన్ని వ్యక్తం చేశారు.బైసాకి రోజున ప్రసాద వితరణ చేయిస్తానని హామీనిచ్చారు.

# 15న 'ఉజ్వల' పురస్కారాల ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది నంది పురస్కారాలు 2025-ప్రదానోత్సవం ఈనెల 15న సా6గం.లకు నిర్వహించనున్నారు. జయ ఇంటర్నేషనల్ హోటల్ అబిడ్స్‌లో ఈ వేడుక ఉంటుంది.ప్రముఖ సినీనటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ ముఖ్యఅతిథిగా మాజరవుతారు. శివనరసింహన్ స్వామి కేరళ జ్యోతిష్య నిపుణులు, ఎస్ఆర్ పార్థసారధి రెడ్డి పారిశ్రామికవేత్త,శంకర్(సామాజిక వేత్త,అంబర్‌పేట), ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞశర్మ, బి.బాలరాజు ముదిరాజ్(గౌతం ఎంటర్‌ప్రైజెస్ ఎండి), డా.వీరభోగ వసంతరాయలు ప్రజాపతి వైద్యులు, డా.ఎస్‌రాజు గురుస్వామి మహాషష్ట సేవా సంఘం, వినోధ్‌కన్న గురుస్వామి ఉప్పల్-విశిష్ట , గౌరవ అతిథులుగా హాజరవుతున్నారు. ఉజ్వల ఉగాది నందిపురస్కార గ్రహీతలు వీరే-కరణం పురుషోత్తమరావు సామాజిక వేత్త, కే.పద్మాకర్‌రావు జ్యోతిష్యులు, డా.నామాల రవీందర్ న్యూమరాలజిస్ట్, డా.బ్యాళ్ళ ఈశ్వరయ్య గురుస్వామి, గోవర్ధన్‌రెడ్డి బ్యాంక్ ఎంప్లాయి, ముత్యాల శివనారాయణ గురుస్వామి,నూకపంగు గోపాలకృష్ణ శబరి భజన బృందం కోదాడ, వై.పాశన్న గురుస్వామి, డా.కంద వెంకటరాజు గురుస్వామి కాకినాడ-వీరికి పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. ఈమేరకు ఉజ్వల అధ్యక్షురాలు యం.లక్ష్మి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ గవర్న మెంట్ డిగ్రీ కాలేజ్ కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.మక్ల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందు కోనున్నట్లు ప్రకటించింది. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. సీనియర్ ప్రొఫెసర్ ఎన్. అనిల్ కృాఎష్ణ పర్య వేక్షణలో రిప్రజెంటేషన్ ఆఫ్ ట్రైబల్స్ ఇన్ ద సెలెక్టెడ్ ఇండియన్ నావెల్స్ ఇన్ ఇంగ్లీష్ అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ను ప్రకటించింది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, అకాడమీ కోఆర్డినేటర్ నరసింహ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ మధు తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వేసవికాలంలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అంగన్వాడీ కేంద్రంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ బుధవారం టీచర్లతో కలిసి విద్యార్థులకు పరిశుభ్రత, వడదెబ్బ, ఇతర ఆరోగ్య రక్షణ ల పై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ, మంజుల, నీరజ ,మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా..!

**మొదటి పేజి తరువాయి :**సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృాఎధా చేయకూడని విజ్ఞప్తి చేసారు. అలాగే నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృాఎష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికి కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్ (తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరఢా ఝుళిపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్కు సిద్దమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్తో సమృాఎద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లోపెప్రర్తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో పెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండంతో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది.

నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి పెష్రర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్దారులకునీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడింది. నల్లా లకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమెటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు పెప్రర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది. **★జూమ్ మీటింగ్ల ద్వారా ఆదేశాలు:★** జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో పెష్రర్తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషల్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో పెప్రర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి కొన్ని కనెక్షన్కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు.

అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా మోటర్ ఫ్రీ టాప్ వాటర్ పేరుతో కార్యాచరణ ప్రకటించారు. **★నాలుగు దశలుగా తనిఖీలు:** వేసవిలో మోటర్ ఫ్రీ టాప్ వాటర్ లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్దమైంది. నల్లా నీటి సరఫరాలో లో పెప్రర్కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా మోటర్ ఫ్రీ టాప్ వాటర్ పేరుతో ఈ నెల 15(మంగళవారం) నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో నల్లానీటి సరఫరా సమయంలో లైన్మెన్ నుంచి ఎండీవరకు పర్యటించి తనిఖీలు నిర్వహించనున్నారు. వేసవి ముగిసే వరకు అకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి. మొదటిదశలో లైన్మెన్లు వాటర్వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు. రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్లో నల్లా నీటిసరఫరా.. మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు.క్యాన్ నెంబర్ను బ్లాక్ లిస్టు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్నెంబర్ల జాబితా)తో మోటర్ ఫ్రీ టాప్వాటర్ లైన్లుగా జీఎంలకు ఆన్లైన్ నివేదిక సమరిస్తారు. మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్గా పరిశీలించి సంతృాఎప్తి వ్యక్తమైతే సీజీఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డెరెక్టర్, డైరెక్టర్నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్ కు రోజువారిగా ఆన్లైన్ నివేదిక సమర్పిస్తారు. నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సీజీఎం, డైరెక్టర్, ఎండీలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడంకొనసాగిస్తారు. **★తప్పుడు నివేదిక సమర్పిస్తే... :** మోటర్ ఫ్రీ టాప్ వాటర్ సర్వేలో ఏ స్థాయిలో కూడా సమగ్ర పరిశీలన జరపకుండ తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మోమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది. అదేవిధంగా ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసే డ్యాష్ బోర్డులో ఆన్లైన్ ఆధారంగా ప్రతిరోజు నివేదికలను పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వాటర్ వాల్వ్ను జీయోట్యాంగింగ్ చేసి ఆన్లైన్ లాగిన్కు అనుసంధానం చేశారు. సెక్షన్నుంచి ఎండీ వరకు పర్యవేక్షించేందుకు వెసులు బాటు కల్పించారు.

**★ప్రత్యేకమైన యాప్ రూపకల్పన..:**నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృాఎధా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు. రెండు రోజుల్లో ఈ యాప్ ని జీఎంనుంచి క్షేత్ర స్తాయిలోని లైన్ మెన్ల వరకు అందరికి అందుబాటులోకి తెస్తారు. వీరు ఆ ప్రాంతాల్లో ఇల్లీగల్ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృాఎధా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడం తో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా మంజూరు చేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం వచ్చే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు. అనంతరము రెండో దశలో నీటి సంరక్షణ కోసం చేసేందుకు ఏ పౌరులకు సైతం వాలెంటర్ గా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తారు. ★నల్లా మోటర్ బిగించడం చట్టరీత్యా నేరం ..!★ ★అశోక్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్,జలమండలి★మహా నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నాం. అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు విధిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తాం. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు పెడుతాం. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దు. ఒకవేళ తక్కువ ప్రెషర్తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తాం.

ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని విజయాలు సాధించాలి

### రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్

### గ్రూప్-1లో 30వ ర్యాంకర్ శంతను కుమార్ రెడ్డికి కమిషనర్ అభినందనలు



కాప్రా మేజర్ న్యూస్ : రాచకొండ కమిషనరేట్లో స్పెషల్ బ్రాంచి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న బుసిరెడ్డి రవీందర్రెడ్డి కుమారుడు శంతను కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్ వన్ పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంక్, మల్టీజోన్-2లో 12వ ర్యాంక్ సాధించిన సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ అభినందించారు. ఇలాగే ప్రిపరేషన్ కొనసాగించి యూపీఎస్సీ పరీక్షలలో కూడా ఉత్తీర్ణత సాధించాలి అని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు. టీజీపీఎస్సీ 30వ ర్యాంక్ సాధించిన శంతన్ కుమార్ రెడ్డి కూడా తండ్రి లాగానే డీఎస్పీ అవుతుండటం గమనార్హం.

## తెలంగాణ ప్రభుత్వానికి బీసీ కమిషన్ సిఫారసు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో కలపాలని ప్రభుత్వానికి తెలంగాణ బీసీ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ సందర్భంగా తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృాఎష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వానికి బీసీ కమిషన్ సిఫార్సు చేయడం హర్షనీయమన్నారు. ఈ విషయంపై పలుమార్లు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృాఎష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై వారు స్పందించి బీసీ కమిషన్కు లేఖ రాశారని పేర్కొన్నారు. తొలగించిన 26 బీసీ కులాల డేటాను బీసీ కమిషన్ సేకరించి బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులకు ఆళ్ల ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.

## భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన

### వైబ్రంట్ బిల్డ్కాన్ 2025ను ప్రారంభించనున్న పియూష్ గోయల్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతదేశంలోనే అతిపెద్ద నిర్మాణ సామగ్రి నిర్మాణ ప్రదర్శన అయిన వైబ్రంట్ బిల్డ్కాన్ 2025ను కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఏప్రిల్ 13న న్యూఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభిస్తారు. బ్లూజోన్ నిర్వహించి, కాపెక్సిల్ మరియు వాణిజ్య మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో 27,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 250+ ఎగ్జిబిటర్లు, 700+ ప్రపంచ కొనుగోలుదారులు 50,000+ దేశీయ సందర్శకులు పాల్గొంటారు.ఈ ఎక్స్పో భారతదేశ నిర్మాణ పరిశ్రమకు ప్రధాన 2 ఎగుమతి వేదికగా పనిచేస్తుంది, , , , బ్రెజిల్ స్పెయిన్తో సహా 60+ దేశాల నుండి కొనుగోలుదారులను ఆకర్షిస్తుంది. బాలీవుడ్ స్టార్ సునీల్ శెట్టి బ్రాండ్ అంబాసిడర్గా ఉండటంతో, ఈ ఈవెంట్ సిరామిక్స్, టైల్స్, శానిటరీవేర్, మార్బుల్, సిమెంట్, పైపులు, పెయింట్స్ మరియు నిర్మాణ రసాయనాలు వంటి కీలక ఉత్పత్తి వర్గాలను ప్రదర్శిస్తుంది.

## ఆటిజం అవగాహనా నెల సందర్భంగా అనన్య సిడిసి ఉచిత స్క్రీనింగ్, కౌన్సిలింగ్ కార్యక్రమం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆటిజం అవగాహనా నెల (ఏప్రిల్)ను పురస్కరిం చుకుని, హైదరాబాద్లోని ప్రముఖ సంస్థ అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ (అనన్య సిడిసి) రెండు సంవత్సరాల లోపు చిన్నారుల అభివృాఎద్ధిపై ఉచిత స్క్రీనింగ్, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి ంది.చిన్నారుల్లో ఆటిజం లక్షణాలను తొందరగా గుర్తించడం ఎంత ముఖ్యమో విశదీకరిస్తూ, ఆటిజం సొసైటీ ఆఫ్ ఏపీ తెలంగాణ వ్యవస్థాపకురాలు, అనన్య సిడిసి డైరెక్టర్ మాధవి ఆదిమూలం మాట్లాడుతూ, నా కుమారుడు వరుణ్ ఆటిజంతో 26 ఏళ్లుగా జీవిస్తున్నాడు. మేము అనుభవించిన మార్గంలో, ప్రారంభ దశలో ఆటిజాన్ని గుర్తించి తగిన జోక్యం తీసుకోవడం పిల్లల భవిష్యత్తుకు ఎంత కీలకమో స్పష్టమైంది, అని తెలిపారు.ఆటిజం వంటి మానసిక అభివృాఎద్ధి సంబంధిత పరిస్థితులను తొందరగా గుర్తించడంలో, మొదటి 1,000 రోజులు అంటే గర్భధారణ ప్రారంభం నుండి రెండవ జన్మదినం వరకు అత్యంత ప్రాధాన్యత కలిగిన సమయం అని మాధవి అన్నారు. ఈ దశలో చిన్నారుల ప్రవర్తన, భాషా అభివృాఎద్ధిలో తేడాలు కనిపిస్తే, స్పీచ్ తెరపి, అక్యూపేష్నల్ తెరపి వంటి సమర్థవంతమైన జోక్యాల ద్వారా పిల్లల అభివృాఎద్ధిపై గణనీయమైన ప్రభావాన్ని చూపవచ్చని ఆమె వివరించారు. ఈ ఉచిత కార్యక్రమం న్యూరోనర్చర్ అనే ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా అమలవుతోంది. ఇందులో పిల్లల అభివృాఎద్ధిపై సమగ్రంగా బేరీజు వేసి, తల్లిదండ్రులకు అవసరమైన మార్గనిర్దేశం, మద్దతు అందించబడుతుంది. అలాగే, వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు, సంరక్షకులు మొదలైన వారికి అభివృాఎద్ధి దశలపై అవగాహన కల్పించడానికి అనన్య సిడిసి కృాఎషి చేస్తుందన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు : ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములు ఆక్రమించినవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ తెలిపారు. బుధవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములను కాపాడాలని భారతీయ జనతా పార్టీ నాయకులైన బిక్షపతి యాదవ్ నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు అభ్యర్థన మేరకు బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ వివిధ సర్వే నెంబర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల రక్షణే ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములలో వెలిసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని, వారు తొలగించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాకపోతే చర్యలు తీసుకోవడానికి కొన్నిసార్లు ఆలస్యమైన ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు వచ్చిన తట్టుకొని ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలోనే సబ్ స్టేషన్ కి ఐదు ఎకరాలు కేటాయించామని కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ పనిచేస్తుందని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే వారి పైన కట్టిన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు కూడా పెడతామని ఈ సందర్భంగా కబ్జాదారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడానికి క్షేత్రస్థాయిలో పర్యటించిన స్థానిక ఎమ్మార్వోకు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యవసాయం కార్పొరేటీకరణ కాకుండా అడ్డుకోవాలి

### వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

### తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక డైరీ, కాలమాని ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ కాకుండా చూడాలని, రైతుల పట్ల వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన కూడా అని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్యవేదిక అధ్యక్షుడు రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను ఆయన వ్యవసాయ విస్తరణ అధికారుల నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ ఈ ఓ ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతు బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాడని అన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం విభిన్న పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తుందని చెప్పారు. ఐక్యవేదిక ద్వారా ఉద్యోగులు తమ ఆలోచనలను సూచనలను తెలుపవచ్చునని అన్నారు. ఈ సంధర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐక్యవేదిక నేతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా అగ్రీ అసోసియేషన్ అధ్యక్షుడు సల్మాన్ నాయక్, కార్యదర్శి తిరుపతి నాయక్, ఆదర్శ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగయ్య యాదవ్, జె ఏ సి కార్యదర్శి కళ్యాణి, కోశాధికారి పోలు ప్రవీణ్, సునీత , తిరుపతయ్య తదితురులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు సాయశక్తుల పనిచేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

### కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన అంగన్ వాడీలకు...అలవెన్స్‌లను చెల్లించాలని శేరిలింగంపల్లి డీసీకి వినతి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో విధులు నిర్వహించిన అంగన్ వాడీలకు ఇప్పటి వరకు అందుకు సంబంధించిన అలవెన్సును చెల్లించలేదని, వెంటనే చెల్లింపులు చేయాలని కోరుతూ సీఐటీయూ శేరిలింగంపల్లి నాయకుల ఆధ్వర్యంలో అంగన్వాడీలు శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృఎష్ణ, శేరిలింగంపల్లి అంగన్ వాడీ టీచర్లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత నవంబర్ నెలలో నిర్వహించిన కుల గణన సర్వేలో తాము విధులు నిర్వహించామని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వం ఒక్కో అంగన్ వాడీకి రూ. 10వేల చెల్లించేందుకు అంగీకరించిందని అన్నారు. కానీ ఇప్పటి వరకు సదరు అలవెన్సుకు గాను చెల్లింపులు చేయలేదని, వెంటనే ఆ చెల్లింపులు పూర్తి చేయాలని వారు కోరారు.


## వేసవిలో చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలి

### మైనంపల్లి హనుమంతరావు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోజు రోజుకం ఎండవేడిమి పెరిగి పోతున్న ఈ వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడాని కి ఉపయోగపడుతున్న చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. మల్కాజిగిరి కంటెస్టెడ్ కార్పొరేటర్ గోగికర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరి చౌరస్తా లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల దాహార్తి తీర్చడానికి దోహదపడుతున్న చలివేంద్రాలకు జీహె చ్ఎంసీ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ, తమ వంతు సేవలందించాలని మైనంపల్లి హన్మంతరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు బీకే శ్రీని వాస్, సంతోష్ రాందాసు, ఫరూక్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగ రాజు, వివిధ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, గ్యార ప్రవీణ్, యువ నాయకులు చరణ్ జిత్ గౌడ్, నిరుగొండ వినయ్, సంజు, నిరుగొండ నరేందర్, మహిళ నాయకులు శారద, నజియా, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు



బోగారం మెగనా కన్వెన్షన్ లో జరిగిన మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి అక్క కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు
**కాప్రా :మేజర్ న్యూస్**


## బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన గుర్రం పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్సిగుట్ట లో నెలకొన్న శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ 9వ వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 23వ తేదీన జరిగే వార్షికోత్సవం లో భాగంగా, అమ్మవారి కళ్యాణం, చండీ హోమం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని పవన్ కుమార్ గౌడ్ వివరించారు. కార్యక్రమంలో ధనశేఖర్, సంగం జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, శైలందర్, సికింద్రాబాద్ గణేష్ దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవేందర్, ఆలయ ప్రధాన అర్చుకులు శ్రీ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# శంకర్ పహిల్వాన్ హఠాన్మరణం

- ఏఐజీ హాస్పిటల్ లో గుండెపోటుతో మరణం
- తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న కొమరగోని శంకర్ గౌడ్
- 2014 ఎన్నికల్లో శేరి లింగంపల్లిలో టిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా పోటీ
- పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన కొమరగోని శంకర్ గౌడ్
- బిజెపి నుండి టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ పార్టీలలో పనిచేసిన కొమరగోని శంకర్ గౌడ్
- ఖాజా గూడాలో అంత్యక్రియలు పూర్తి
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు





హైదరాబాద్, మేజర్ న్యూస్: నిరుపేదలకు నిస్వార్థంగా సేవలు అందించిన సీనియర్ నాయకులు కొమరగోని శంకర్ గౌడ్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్ గౌడ్ ను ఏజి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతున్న సమయంలోనే గుండెపోటు రావడంతో మరణించారు. ఆయనకు నలుగురు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారు. శంకర్ పహిల్వాన్ గా ప్రతీతి చెందిన కొమరగోని గౌడ్ భారతీయ జనతా పార్టీలో తన రాజకీయ అరంగేట్రాన్ని చేశారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేసిన కుమరగోని శంకర్ గౌడ్ టిఆర్ఎస్ లో చేరి తెలంగాణ ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ టిఆర్ఎస్ ఇవ్వకపోవడంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి టీఆర్ఎస్ నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కొమరగోని శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కొమరుగోని శంకర్ గౌడ్ పార్థివ దేహానికి చేవెళ్ల ఎంపీ హుండా విశ్వేశ్వర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ అరికెడి గాంధీ, ఫిలిం ఛాంబర్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాని రామకృాఎష్ణ గౌడ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, బిజెపి నేత రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత రామ్మోహన్ గౌడ్, గంగాధర్ గౌడ్ లు ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. అందరినీ ఆత్మీయంగా పలకరించే కొమర గోని శంకర్ గౌడ్ పఠాన్మరణం మరణం చెందడంతో పార్టీలకతీతంగా నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన పార్తివ దేహానికి నివాళులర్పించారు. ఖాజాగూడలో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు మధ్యాహ్నం నుండి ప్రారంభమైన అంతిమయాత్ర సాయంత్రం వరకు కొనసాగింది. కొమరగోని శంకర్ గౌడ్ ఏ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు



నిస్వార్ధంగా సేవలు అందించే గుణం ఆయనది. తమకు సహకారం అందించే నేత కానరాని లోకాలకు వెళ్లడంతో అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. పార్టీలకతీతంగా నేతలు కొమరగోని శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# కటకం నర్సింగరావు బిజెపికి గుడ్‌బై



- బిజెపిలో అగ్రకుల నాయకుల ఆధిపత్యం
- బిజెపి చెప్పేదొకటి చేసేది ఒకటి
- బిసి ముఖ్యమంత్రిని ప్రకటిస్తే సరిపోతుందా
- బిజెపిలో బీసీలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు
- ఆత్మాభిమానాన్ని చంపుకోలేక రాజీనామా చేస్తున్నాను
- బతికి ఉన్నంతకాలం బీసీల చైతన్యం కోసం పనిచేస్తా
- కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ వంశ పార్టీకి సీనియర్ నాయకులు కటకం నర్సింగరావు రాజీనామా చేశారు. కటకం నర్సింగరావు జనసంఘ్ నుండి మొదలుకొని భారతీయ జనతా పార్టీ వరకు ఆర్ఎస్ఎస్ లో క్రమశిక్షణ కార్యకర్తగా పనిచేస్తూ వెంకయ్య నాయుడు నుండి మొదలుకొని కేంద్ర మాజీ మంత్రి ఆలే నరేంద్ర, బండారు దత్తాత్రేయ, ప్రస్తుత కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిల వరకు బిజెపిలో కీలకంగా పనిచేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి బిజెపి సీనియర్ నేత ఆలే నరేంద్ర వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కటకం నర్సింగరావు రాజీనామా రాజీనామా లేఖను నాంపల్లి రాష్ట్ర కార్యాలయం సెక్రటరీ ఉమా శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న విషయాన్ని రాజీనామా పత్రంలో సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అగ్రకుల ఆధిపత్యం నడుస్తుందన్నారు. బిజెపి చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా వ్యవహరిస్తుందన్నారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తే సరిపోతుందా? బిజెపిలో బీసీలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తాను ఆత్మను చంపుకొని బిజెపిలో కొనసాగలేనని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బతికి ఉన్నంత కాలం బీసీల చైతన్యానికి పనిచేస్తానని ప్రకటించారు. తెలంగాణలో ఉన్న కవులు కళాకారులు మేధావులు ఆలోచింపరులను ఏకం చేసి బీసీల సంఘటిత శక్తిని ప్రజలను జాగృాఎతం చేస్తామని స్పష్టం చేశారు.

## శ్రీ కనకదుర్గ ఆలయంలో యోగ శిక్షణ తరగతులు ప్రారంభం

- యోగా చేద్దాం - ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందాం
- ఆరోగ్య సంరక్షణకు నిత్య వ్యాయామం, నిత్య ప్రాణాయామాలు తప్పని సరి
- యోగా శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంరెడ్డి భుజంగరెడ్డి, భావన శ్రీనివాస్, ఇస్మాయిల్ గురూజీ






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణ తరగతులు వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం హాల్ నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. యోగ శిక్షణ తరగతుల జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని దేవాలయం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, నరేందర్ గురూజీ, యోగా సేవా రత్న స్వధర్గయోగి ఇస్మాయిల్ గురూజీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం యోగ సాధకులకు వ్యాయామాలు, ప్రాణాయామాలు సాధన చేయించారు. శిక్షణ కార్యక్రమం ప్రతి రోజు ఉదయం 5 గంటల 30 నిముషాలకు, సాయంత్రం 6 గంటలకు రెండు విడతలుగా శిక్షణ అందజేయడం జరుగుతుందని, ఈ శిక్షణలో మిరియాల కషాయం, మునగాకు సూపు, పచ్చికూరలతో చేసిన అమృత ఆహారం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులకు సంభందించినటువంటి సమస్యలు ఎక్కువ అవడంతో వాటికి ఉపిరి తిత్తులకు సంబంధించినటువంటి సాధన పద్దతులను కొత్తగా నేర్పించుతున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వనస్థలిపురం పరిసర ప్రాంతాల్లోని స్త్రీ, పురుషులు అందరూ పాల్గొని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని వారు చేసే మంచి కార్యక్రమానికి మా దేవాలయం తరపున ఉచితంగా యోగ శిక్షణ తరగుతులకు ప్రాంగణాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, ప్రముఖ యోగ గురువు దుగ్యాల నరేందర్, ఇస్మాయిల్ గురూజీ, మోహన్, యోగ సాధకులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9603256572 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు.

## ఆనంద్ బాగ్ లో 'ఎంఎంటీఎస్ హాల్ట్ రైల్వేస్టేషన్' ఏర్పాటుకు రైల్వే శాఖ అంగీకారం : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో 'ఎంఎం టీఎస్ హాల్ట్ రైల్వేస్టేషన్' ఏర్పాటుకు రైల్వే శాఖ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మల్కా జిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ ఆద్వర్యంలో ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు పి.ము రళీకృష్ణ, బియస్ఆర్ కే శాస్త్రి, కె.నాగేశ్వర రావు, జెడ్ ఆర్ యూసిసి మెంబర్ నూర్ తదితరులు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి ఈ సమస్యను విన్నవిం చారు. దీనికి స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..ఇదే విషయమై ఇటీవల తాను రైల్వే అధికారులతో మాట్లా డానని, త్వరలో ఆనంద్ బాగ్ లో ఎంఎం టీఎస్ రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు.అయితే అప్రోచ్ రోడ్డు కోసం కొంత భూమి సేకరించాల్సి రావొచ్చని, రైల్వే శాఖ దాని పైన కసరత్తు చేస్తోందని తెలిపారు.అదే విధంగా త్వరలోనే పార్లమెంట్ పరిధిలో అనేక ఆర్ యూబి / ఆర్ ఓబి పనులను చేప ట్టనున్నట్లు తెలిపారు. కొమురవెల్లి దేవాలయానికి రైల్వే బాట వేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనన్నారు.అనేక రైల్వే ప్రాజెక్టులు శరవేగంతో కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకున్న ఎంపీ ఈటల రాజేందర్ కి, సహకరించిన కార్పొరేటర్ శ్రవణ్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీహనుమాన్ జయంతిపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్






సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈనెల 12వ తేదిన శ్రీహనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే శ్రీవీర హనుమాన్ విజయ్ యాత్ర ఏర్పాట్ల విషయమై నగర పోలీసు కమీషనర్ ఆధ్వర్యంలో బుధవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోపాటు సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ అధికారులుకూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.పి. సి.వి. ఆనంద్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో శ్రీవీర హనుమాన్ విజయ యాత్రను నిర్వహించాలని,విజయ యాత్ర సందర్భంగా ఏవరైనా కొత్తవారు వచ్చి చేరితే,వారిపై తగిన దష్టిని సారించి, ముందు జాగ్రత్త చర్యగా వెంటనే సంబంధిత స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఊరేగింపు సమయంలో నిర్వాహకులు సంయమనంతో ట్రాఫిక్ జామ్ కాకుండా,ట్రాఫిక్ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. ఏవరైనా రైల్వే బ్రిడ్జ్‌కన్న ఏక్కువ ఏత్తు విగ్రహాలు పెట్టినచో వారిని వేరే మార్గంద్వారా పంపాల్సి వస్తుందని,వారు పోలీసు వారితో సహకిరించాలన్నారు. ఊరేగింపులో డి.జె. సిస్టమ్‌లను ఉపయోగించకుండా ఉండడంవల్ల ప్రజలకు,భక్తుల ఆరోగ్యంపట్ల వారికి తగిన మేలు చేసినట్లు అవుతుందన్నారు. సౌండ్ మిక్చర్ లేకుండా పెద్ద సౌండ్ బాక్సులను వినియోగించుకోవాలని, వాతావరణ శాఖవారు తెలిపిన సమాచారం మేరకు శనివారం రోజు వర్ష సూచన ఉన్నందున,బల్దియా,ట్రాఫిక్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ఊరేగింపులో ఎంత మంది ,ఏన్ని వాహనాలు వినియోగిస్తున్నారు ,సంబంధింత పోలీసులకు తెలుపాలని ఆయన సూచించారు. నిర్వాహకులకు రోప్ పార్టీ సభ్యులకు సరియైన శిక్ష ఇచ్చి వారిని వినియోగించుకోవాలని, వాలంటీర్లను ఏక్కువ సంఖ్యలో పెట్టుకోవాలని,నిర్దేశించిన రూట్‌లోనే వెళ్ళితే ఏలాంటి సమస్యలు తలెత్తవని, చిన్న గల్లీల్లో టస్కర్ వాహనాలు తిరగడానికి అనుకూలంగా ఉన్నాయో లేదో ఒకసారి ముందుగా నిర్వాహకులు చూసుకోవాలన్నారు.హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుమారు 150 శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర,సైబరాబాద్,రాచకోండ పరిధిలోనుంచి 46 విజయ్‌యాత్రలు తీస్తున్నారని,ఇవి అన్ని ప్రధాన యాత్రలో కల్సి ముందుకు వెళ్ళుతారన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని,రెచ్చగొట్టే పోస్టులు,ఫెక్ మెసెజ్‌లను వ్యాప్తి చేయవద్దని,శ్రీ వీర హనుమాన్ విజయ్ యాత్రకు హైదరాబాద్ సిటీ పోలీస్ తరపున 17,000ల మంది పోలీసులు,అదనంగా సాయుధ బలగాలతో బందోబస్తును నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈనెల 12వ తేదిన ఉదయం హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలోగల ఐసిసిసి భవనంలో,బంజారహిల్స్‌లో జాయింట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి,శాంతిభద్రతలను పర్యవే క్షించి, పోలీసు అధికారులకు తగిన సూచనలు ,సలహాలను అందజేస్తామన్నారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పోలీసు,ఇతర అధికారులతోకల్సి శ్రీవీర హనుమాన్ విజయ్ యాత్ర ఊరేగింపు ప్రారంభం అయ్యే గౌలిగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ రామ మందిరంనుంచి ఓపెన్ టాప్ జీవ్‌లో కూర్చొని అక్కడినుంచి నారాయణగూడా,ఆర్టీసి చౌరస్తా,ఆశోక్‌నగర్,కవాడిగూడా, బైబిల్ హౌస్,నుంచి తాడ్‌బన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీహనుమాన్ దేవాలయంకు సుమారు 12.2 కిలో మీటర్ల మేరకుగల మార్గానిన ఆయన స్వయంగా రూట్‌లో పర్యటించి పరిక్షించాలరు.ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవీస్, బల్దియా అదనపు కమీషనర్ రఘు ప్రసాద్,ఆర్టీసి నుంచి రాజశేఖర్,ఆర్.అండ్ బి. తరపున మనోహర్,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బి. నర్సింహామూర్తి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర శివరాములు, వి.హెచ్.పి. రాష్ట్ర కన్వీనర్ రాములు, నగర అధ్యక్షులు అఖిల్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. ఎస్. సాయి,నర్సింహారెడ్డితోపాటు హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు అధికారులు,కిందిస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ - మెడ్‌ట్రానిక్ సంస్థ ఆధ్వర్యంలో రీనల్ డెనర్వేషన్ థెరపీ సెంటర్ ఏర్పాటు





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; దేశంలోనే మొట్టమొదటిసారిగా బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో మెడ్రానిక్ సంస్థతో కలిసి రీనల్ డెనర్వేషన్ థెరపీ (రీనల్ డినర్వేషణ్ థెరపీ) క్లినిక్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కిమ్స్-సన్షైన్ హాస్పిటల్స్ హెడ్ ఆఫ్ కార్డియాలజీ కార్డియోథోరాసిక్ సర్జన్ డా. శ్రీధర్ కాస్తూరి తెలిపారు. బుధవారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో ప్రపంచస్థాయి వైద్య సాంకేతికత రంగంలోని ఒకటైన మెడ్ట్రానిక్ సంస్థతో కలసి రీనల్ డెనర్వేషన్ థెరపీ (రీనల్ డినర్వేషణ్ థెరపీ) కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ భాగస్వామ్యం మేమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎం ఓ యు) ద్వారా అధికారికంగా కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. బి. భాస్కర్ రావు ఈ మాట్లాడుతూ సాంప్రదాయ చికిత్సలతోనూ నియంత్రణలోకి రాని హైపర్టెన్షన్ నేడు అత్యంత తీవ్ర ఆరోగ్య సమస్యగా మారిందని, మెడ్ట్రానిక్తో మేము చేస్తున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఆధునిక, ఆధారిత చికిత్సలను అందించడంలో విప్లవాత్మక ముందడుగుగా పిలుస్తుందన్నారు. ఇది కేవలం సాంకేతికత విషయమే కాదు, ఇది మా వైద్యులకీ, రోగులకీ సమగ్ర శిక్షణ, జ్ఞానం మరియు అనుభవాలను కలిసివచ్చే హోలిస్టిక్ కేర్ వ్యవస్థను నిర్మించాలనే దిశగా ముందుకు తీసుకెళ్తోందదని మేము హైపర్టెన్షన్ నిర్వహణకు కొత్త ప్రమాణాలను స్థాపించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. కిమ్స్-సన్షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి గురవారెడ్డి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తో నియంత్రించలేని రక్తపోటుతో బాధపడే రోగులకు ఆధునిక చికిత్సను అందించాలనే ప్రయత్నంలో ఒక గొప్ప ముందడుగు అన్నారు. మెడ్ట్రానిక్ సంస్థ అందించే టెక్నాలజీని మా నిపుణత్వంతో కలిపి, హైపర్టెన్షన్ నిర్వహణలో కొత్త యుగానికి దారితీస్తున్నాము. మా లక్ష్యం కేవలం వైద్య ఫలితాలను మెరుగుపరచటం మాత్రమే కాదు, ఔషధ చికిత్సలకు మించి శాశ్వతమైన పరిష్కారాలను అందించడం ద్వారా రోగులను శక్తివంతులుగా చేయడమే అన్నారు. మెడ్ట్రానిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ప్రెసిడెంట్ మందీప్ సింగ్ కుమార్ మాట్లాడుతూ మెడ్ట్రానిక్లో, మేము స్థిరమైన ఆవిష్కరణలు మరియు సమర్థవంతమైన భాగస్వామ్యాల ద్వారా ఆరోగ్య సంరక్షణను రూపాంతరం చేయాలనే నిబద్ధత కలిగి ఉన్నామని తెలిపారు. కిమ్స్-సన్షైన్ హాస్పిటల్తో భాగస్వామ్యం ద్వారా, మెడికల్ ప్రొఫెషనల్స్కు అభివృద్ధి చెందిన శిక్షణను అందించడమే కాకుండా, రీనల్ డెనర్వేషన్ థెరపీపై అవగాహన పెంచడానికీ ఇది దోహదపడుతుంది. నియంత్రించలేని హైపర్టెన్షన్ను ఎదుర్కొనడంలో, ఈ భాగస్వామ్యంతో మేము రోగుల సంరక్షణను మెరుగుపరచే దిశగా దూసుకుపోతున్నాము. సాంకేతికతను ఉపయోగించి, భాగస్వామ్యాన్ని పెంపొందించి, మేము బాధను తగ్గించటం, ఆరోగ్యాన్ని పునరుద్ధరించటం మరియు జీవితాన్ని పొడిగించటం అనే మా లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాము. కిమ్స్-సన్షైన్ హాస్పిటల్స్ హెడ్ ఆఫ్ కార్డియాలజీ కార్డియోథోరాసిక్ సర్జరీ డా. శ్రీధర్ కాస్తూరి మాట్లాడుతూ హై బీపీ ( అధిక రక్తపోటు) కారణంగా హార్ట్ ఫెయిల్యూర్, కిడ్నీ ఫెయిల్యూర్, పక్షవాతం, మెదడులో రక్తస్రావం సంభవిస్తున్న 100 మరణాల్లో 10 మరణాలు ఉంటున్నాయని తెలిపారు. అడల్ట్స లో ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీతో బాధపడుతున్నారని ఐ సి ఎం ఆర్ గైడ్లైన్స్ ప్రకారం తెలుస్తుందన్నారు. రెగ్యులర్గా మందులు వాడుతున్న, రక్తపోటు కోసం రెండు లేదా అంతకంటే ఎక్కువ మందులు వాడుతున్న వారికి రీనల్ డెనర్వేషన్ థెరపీ ప్రొసీజర్ ద్వారా చికిత్స అందించడం ద్వారా రక్తపోటు కంట్రోల్లోకి రావడంతో పాటు వారు రోజు వారుగా వాడే మందులను కూడా తగ్గించుకోవచ్చు అని తెలిపారు. ఈ క్లినిక్ ను బేగంపేట్లోని కిమ్స్ సన్ షైన్ ఆర్ట్ ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ తెరపి వల్ల ఎంతోమందికి మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఇతర వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. బ ఈ విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సి ఓ ఓ సుధాకర్ జాదవ్ తో పాటు కార్డియాలజిస్టులు డాక్టర్ శైలేందర్ సింగ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కావ్యతో పాటు డిపార్ట్మెంట్ వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

## సిటీ సివిల్-ఇంటిగ్రేటెడ్ కోర్ట్స్ ఆన్ ఫ్యామిలీ డిస్‌ప్యూట్స్ హౌస్ కీపింగ్ కాంట్రాక్టుల కోసం టెండర్ల ఆహ్వానం-జడ్జి వై. పద్మ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్,సికింద్రాబాద్‌లోని సిటీ సివిల్ కోర్ట్స్,హైదరాబాద్‌లోని కల్పతారు కాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కోర్ట్స్ ఆన్ ఫ్యామిలీ డిస్ప్యూట్స్ ప్రాంగణాల్లో వార్షిక నిర్వహణ,హౌస్ కీపింగ్ కాంట్రాక్టులకోసం ప్రఖ్యాతిగల నుభవజ్ఞులైన సర్వీస్ అందించేందుకు ఆసక్తిగల నిర్వాహకులనుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి వై. పద్మ ఓ ప్రకటనలో తెలిపారు. టెండర్ సమర్పణకు చివరి తేది ఈనెల 19అని, ఆసక్తిగల నిర్వాహకులు టెండర్ వివరాలు ,నిబంధనలకోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చునని, ఆలాగే సంబంధిత కోర్టు అధికారులను సంప్రదించవచ్చునని సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్ చీఫ్ జడ్జి వై. పద్మ జారీ చేసిన ప్రకటనలో తెలిపారు.

## భారతదేశంలో తన స్మార్ట్‌ఫోన్లను విడుదల చేయడానికి ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం చేసుకున్న అల్కాటెల్

మాదాపూర్,మేజర్ న్యూస్ : ఫ్రెంచ్ కన్స్యూమర్ టెక్నాలజీ బ్రాండ్ అల్కాటెల్, భారతదేశంలో తన స్మార్ట్ఫోన్లను విడుదల చేయడానికి ఫ్లిప్కార్ట్తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సహకారం ద్వారా, అల్కాటెల్ తన తాజా శ్రేణి స్మార్ట్ఫోన్లను ఫ్లిప్కార్ట్ ప్రధాన ప్లాట్ఫామ్ మరియు దాని క్విక్ కామర్స్ విభాగం ఫ్లిప్కార్ట్ మినిట్స్ రెండింటిలోనూ పరిచయం చేస్తుంది. కంపెనీ తన మేక్ ఇన్ ఇండియా స్మార్ట్ఫోన్లు ప్రీమియం ఆవిష్కరణలను స్టైలిష్ ఫ్రెంచ్ డిజైన్తో మిళితం చేస్తాయని, మెట్రోలు, టైర్ మరియు టైర్ నగరాల్లో డిజిటల్గా అవగాహన ఉన్న వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటాయని తెలిపింది. రాబోయే లాంచ్లు భారత మార్కెట్లో మా పాదముద్ర యొక్క స్థిరమైన విస్తరణ గురించి మేము ఉత్సాహంగా ఉన్నాము. ఫ్లిప్కార్ట్తో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఆ దృష్టిని సజీవంగా తీసుకురావడంలో కీలకమైనది. ఫ్లిప్కార్ట్ యొక్క విస్తృత పరిధి మరియు లోతైన మార్కెట్ అంతర్దృష్టులను ఉపయోగించుకుని, విశ్వసనీయమైన, సజావుగా అమ్మకాల తర్వాత సేవతో కూడిన అధిక-నాణ్యత ఉత్పత్తులను అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము, దేశవ్యాప్తంగా ఉన్నత వినియోగదారుల అనుభవాన్ని నిర్ధారిస్తాము, అని ఆల్కాటెల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అతుల్ వివేక్ అన్నారు.1996లో స్థాపించబడిన ఫ్రెంచ్ టెక్ బ్రాండ్ అయిన ఆల్కాటెల్, నోకియా నుండి ట్రేడ్మార్క్ లైసెన్సింగ్ ఒప్పందం కింద టిసిఎల్ కమ్యూనికేషన్ ద్వారా నిర్వహించబడుతోంది. 160 కంటే ఎక్కువ దేశాలలో ఉనికితో, ఆల్కాటెల్ ఆవిష్కరణలను ప్రజాస్వామ్యీకరించడం మరియు పోటీ ధరలకు అధిక-నాణ్యత సాంకేతికతను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆలయంలో పూజలు నిర్వహించిన ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు తీసుకున్న సామాజిక సంఘ సేవకులు గనాటే రాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ ప్రజలకు సీతారాముల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, విజయ్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను చేపట్టండి

జల్ పల్లి, మేజర్ న్యూస్ :జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ, బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కమిషనర్ వెంకట్రామ్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక కాలనీ ప్రజలతో కలిసి జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో ప్రయాణానికి ఆటంకం కలుగుతుందన్నారు. బృందావన కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ వేసి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.